క్లుప్తంగా

నేడు వాడపల్లిలో 'తలారి' ప్రచారం

కొవ్వూరు: మండలంలోని వాడపల్లి గ్రామంలో సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి తాను ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు తెలిపారు. కావున నియోజకవర్గం పరిధిలోని పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

పూర్వ విద్యార్థుల సమావేశం



తూర్పుచోడవరంలో సమావేశమైన అనంతపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థులు

నల్లజర్ల: అనంతపల్లి జెడ్పీ హైస్కూల్ 1979–80 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం తూర్పుచోడవరం గ్రామంలో సమావేశమయ్యారు. దాదాపు 44 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులందరూ అలనాటి పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. హైదరాబాదులో ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రత్నాజీ, విశాఖ డాక్‌యార్డ్‌లో పనిచేస్తున్న రాజగోపాలరాజ్, కాకినాడలో ఉంటున్న శ్రీరామ్మూర్తి, విశాఖలో ఉంటున్న రత్నకుమారి, తూర్పుచోడవరం హైస్కూల్ ఉపాధ్యాయురాలు పద్మవాణి, సహకార సంఘ ఉద్యోగి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.త్వరలోనే పూర్వ విద్యార్థులంతా తమ భార్య, పిల్లలు, మనవలతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు ఒక కమిటీని కూడా ఎన్నుకున్నారు.

ఉచిత విద్యుత్తు సర్వీసులకు దరఖాస్తు చేసుకోండి

నల్లజర్ల: ప్రకాశరావుపాలెం గ్రామంలోని జగనన్న కాలనీకి విద్యుత్తు కనెక్షన్ ఇచ్చామని ట్రాన్స్‌కో నల్లజర్ల ఇన్‌చార్జ్ ఏఈ బాపిరాజు ఆదివారం తెలిపారు. ఈ కాలనీలో గృహ నిర్మాణాలు పూర్తిచేసుకున్న లబ్ధిదారులు సంబంధిత ధ్రువీకరణ పత్రాల నకళ్లతో పాటు ఆధార్‌కార్డు నకలును కూడా ట్రాన్స్‌కోకు సమర్పిస్తే ఆయా గృహాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్ ఇస్తామన్నారు.

దమ్మెన్నులో మూడు రోజులు సరాఫరాకు అంతరాయం

ఉండ్రాజవరం: మోర్త–కానూరు 11 కేవీ ఫీడర్‌లో ఆర్‌డీఎస్ఎస్ పనులు జరుగుతున్నందున సోమవారం నుంచి బుధవారం వరకూ మూడు రోజుల పాటు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మండలంలోని దమ్మెన్ను గ్రామంలో విద్యుత్తు సరాఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు ఆదివారం తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

నల్లజర్ల: కాంగ్రెస్ పార్టీగోపాలపురం అసెంబ్లీ అభ్యర్థి మార్టిన్ లూథర్ ఆదివారం నల్లజర్ల, అనంతపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట పీసీసీ ప్రధాన కార్యదర్శి జేష్ట సతీష్‌బాబు, మండల శాఖ అధ్యక్షుడు తొక్కుడు బియ్యపు ఫ్రాన్సిస్, కాకర్ల హరిబాబు, విల్లూరి రమేష్, బి.ఏడుకొండలు, వీరబాబు, దాసరి కుటుంబరావు, సూరిబాబు, వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యం

రాజమహేంద్రవరం రూరల్: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుకు అత్యంత ప్రాధాన్యం ఉందని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ అన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన స్వీప్ ఫొటో ప్రదర్శన కలెక్టర్ మాధవీలతతో కలిసి ఆదివారం సాయంత్రం తిలకించారు. నీనా నిగమ్ మాట్లాడుతూ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి 85 ఏళ్లు పైబడిన ఓటర్లు ఆసక్తి కనబర్చడం శుభ సూచకమన్నారు. అయితే పట్టణాల్లో ఓటు హక్కును వినియోగించుకునేవారి శాతం తక్కువగా ఉంటుందన్నారు. 85 ఏళ్లు పైబడిన ఓటర్లు ముందుకు వచ్చి ఓటు వేయడం వారందరికీ స్ఫూర్తినిస్తుందన్నారు.

నేటి నామినేషన్ దాఖలుకు తరలి రండి



పార్టీలో చేరిన నేతకు కండువా వేసి ఆహ్వానిస్తున్న వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్

- ఉదయం 8 గంటలకు ర్యాలీ ప్రారంభం
- రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో 10.45 గంటలకు దాఖలు
- వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ శ్రీనివాస్

చాగల్లు: వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం లోక్‌సభ అభ్యర్థిగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సోమవారం నామినేషన్ వేస్తారు. రాజమహేంద్రవరంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10.45 గంటలకు నామినేషన్ తాను వేస్తానని ఆయన తెలిపారు. ఉదయం 8 గంటలకు దివాన్ చెరువు నుంచి నామినేషన్ ఊరేగింపు ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఇందుకోసం చాగల్లులోని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడైన గండ్రోతు సురేంద్రకుమార్ నివాసంలో డాక్టర్ గూడూరి పార్టీ శ్రేణులతో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ ఈ 20 రోజులూ అందరూ కష్టపడి పనిచేసి తన గెలుపునకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ చిట్యాల గ్రామం కూడా వెళ్లి పార్టీ శ్రేణులను కలుసుకున్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

తెలుగుదేశం పార్టీ నుంచి చాగల్లుకు చెందిన చింతపల్లి నాగేశ్వరరావుతో పాటు పలువురు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గూడూరి శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్షుడు జుట్టా కొండలరావు, సర్పంచ్ ఉన్నమట్ల మనస్సాంతి, ఉప సర్పంచ్ మేకా రాజు, మాజీ ఉప సర్పంచ్ ముళ్లపూడి ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వాన్ని కాపాడుకుందాం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనిత
- నాలుగు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



చాదరాశిగుంట ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనిత

నల్లజర్ల: సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తున్న వైఎస్సార్ సీపీని మరోమారు గెలిపించుకుని పేదల ప్రభుత్వాన్ని కొనసాగించుకుందామని ఆ పార్టీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనిత ప్రజలకు సూచించారు. మండలంలోని చాదరాశిగుంట, పోతినీడుపాలెం, కవులూరు, నబీపేట గ్రామాల్లో ఆదివారం ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెకు ఆయా గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. చాదరాశిగుంటలో ఎంపీటీసీ సభ్యుడు నాయుడు రామకృష్ణగౌడ్, పోతినీడుపాలెంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆలపాటి కరుణాకర్, కవులూరులో సర్పంచ్ మద్దిపాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు గారపాటి ధనలక్ష్మి, నబీపేటలో సర్పంచ్ గోతం సత్యలక్ష్మి, కృష్ణాయాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం సాగింది. ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచార రథంపై నుంచి అభ్యర్థి వనిత మాట్లాడారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపీ అభ్యర్థి అయిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు రెండు ఓట్లనూ ఫ్యాన్ గుర్తుకు వేసి ఇద్దరినీ అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు అవకాశవాద రాజకీయాలు ఇక చెల్లవని ఆమె అన్నారు. గత చంద్రబాబు పాలనలో సంక్షేమం ఊసే లేదని, అభివృద్ధి అటకెక్కిందని మంత్రి వనిత విమర్శించారు. తన ఐదేళ్ల పాలనలో జగనన్న అద్భుతాలు చేశారన్నారు.

హామీల అమలు ఓ చరిత్ర

గతంలో ఎన్నికల సందర్భంగా ప్రతి రాజకీయ పార్టీ విడుదల చేసే మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చిన దాఖలాలు లేవని మంత్రి వనిత అన్నారు. అయితే గత ఎన్నికల సందర్భంగా జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు. అవినీతికి తావు లేకుండా వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల ఇంటికే అందించారన్నారు. ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, నల్లజర్ల, పోతవరం సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, పెండ్యాల హరేరామకృష్ణ, నాయకులు పిచ్చుకల ప్రసాద్, వామిశెట్టి పరమేశ్వరరావు, నాయుడు గంగరాజు, నాయుడు సుబ్బారావు, నాయుడు రామారావు, శ్రీహరి, యలమర్తి కేశవరావు, దార్న శ్రీనివాస్, ఇమ్మణ్ణి శివాజీ, ఇమ్మణ్ణి సోమరాజు, కుందుల దుర్గారావు, గగ్గర నాగేశ్వరరావు, లైటింగ్ పండు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అండతో గెలుపు ఖాయం



వాడపల్లిలో కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణ

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు
- వాడపల్లిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- పాల్గొన్న రాజీవ్ కృష్ణ, పార్టీ శ్రేణులు

కొవ్వూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజల మద్దతుతో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు పేర్కొన్నారు. మండలంలోని వాడపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం ఆయన పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామ ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. వెంకట్రావు ఇంటింటికీ వెళ్లి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ మరోసారి అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికీ మేలు చేకూరుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావుకు అడుగడుగునా మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ప్రచారంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్.రాజీవ్‌కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకటలక్ష్మి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, మహిళా విభాగం కొవ్వూరు పట్టణ అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, వాడపల్లి ఉప సర్పంచ్ లంకదాసు సముద్రం, స్థానిక నాయకులు వీర రమణయ్య, తిగిరెడ్డి వెంకటేశ్వరరావు, పంచదార కృష్ణ, రాచకొండ సురేష్, వీరా త్రిమూర్తులు, వేగిరపు పల్లయ్య, సుంకవల్లి త్రిమూర్తులు, నాయకులు ఉప్పులూరి సూరిబాబు, గారపాటి శ్రీనివాస్, ముళ్లపూడి కాశీ విశ్వనాథ్, గారపాటి వెంకటకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు బండి పట్టాభిరామారావు, వల్లభశెట్టి శ్రీనివాస్‌లతో పాటు ముదునూరి నాగరాజు,గండ్రోతు సురేంద్రకుమార్, జుట్టా ఏడుకొండలు, గోలి శ్రీనివాస్, సుంకర త్రిమూర్తులు, తోట రామకృష్ణ, కవల నాగేశ్వరరావు, కొయ్య దుర్గారావు, మెరిపో వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి లేదు.. అభివృద్ధే అజెండా

- వైఎస్సార్ సీపీ అభ్యర్థికి మరో అవకాశం ఇవ్వండి
- శ్రీనివాస్‌నాయుడి తరఫున తనయుడు వరుణ్ సాయి ప్రచారం



పెరవలి మండలం కాపవరంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ నాయుడి కుమారుడు వరుణ్ సాయి



నిడదవోలు 19వ వార్డులో జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో వరుణ్ సాయి

పెరవలి: అవినీతి మరక అంటని, అభివృద్ధే ధ్యేయంగా ఐదేళ్లు పనిచేసిన ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడికి ఈ ఎన్నికల్లో విజయం చేకూర్చాలని ఆయన కుమారుడు జి.వరుణ్ సాయి విజ్ఞప్తి చేశారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం వరుణ్ సాయి మండలంలోని కాపవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథాన నడపడంతో శ్రీనివాస్ నాయుడు గత ఐదేళ్లు విశేష కృషి చేశారన్నారు. సంక్షేమం పథకాల ద్వారా రూ.35 కోట్లు, అభివృద్ధికి రూ.23 కోట్లు కాపవరం గ్రామానికి ఖర్చు చేశారని గుర్తు చేశారు. ప్రచారంలో ఎంపీపీ కార్నెర్ల ప్రసాద్, సర్పంచ్ బంటుమిల్లి రత్నాజీరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో ముమ్మరంగా ఎన్నికల ప్రసారం

నిడదవోలు: అవ్వా ..తాతా మీకు పింఛన్ వస్తుందా ? నేను మీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడి కుమారుడిని.. ఆయన మీకు సుపరిచితులు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి శ్రీనివాస్‌నాయుడు పోటీ చేస్తున్నారు. మీ ఓటుతో ఆశీర్వదించండి అంటూ వరుణ్ సాయి ఓటర్లను అభ్యర్థించారు. పట్టణంలోని 19 వార్డులో ఆదివారం ఆయన తన తండ్రి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరుణ్ సాయి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి జి. శ్రీనివాస్‌నాయుడులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

జనసేన నుంచి వైఎస్సార్ సీపీలోకి..

జనసేన పార్టీ 19వ వార్డు ఇన్‌చార్జ్ అప్సర్‌జానీ ఆధ్వర్యంలో 10 మంది కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ వరుణ్‌సాయి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, కౌన్సిలర్లు అహ్మదున్నీసా బేగం, ఎస్‌కే వజీరుద్దీన్, కొత్తపల్లి సుప్రియ, గోపిరెడ్డి శ్రీనివాస్, దిరిసిన రామచంద్రరావు, ఎస్‌కే వలి, పార్టీ నాయకులు ఎస్‌కే ఖాన్‌బాషా, గంగుల గోపియాదవ్, గుర్రం జేమ్స్, ఎండి ఫయాజ్, చిలకల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

కోటసత్తెమ్మ సన్నిధిలో మజ్జిగ చలివేంద్రం



కోటసత్తెమ్మ వారి ఆలయం వద్ద భక్తులకు మజ్జిగ అందిస్తున్న ఆలయ ఈఓ హరిసూర్యప్రకాష్



తాడిపర్రులో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దాత గారపాటి సత్యనారాయణ

నిడదవోలు రూరల్: తిమ్మరాజుపాలెంలో కొలువైన కోటసత్తెమ్మ వారి ఆలయానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు అప్పారావు శర్మ పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. ఆలయ ప్రాంగణంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కొత్త త్రిమూర్తులు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కొత్త తులసీ రామకృష్ణ 100 లీటర్ల పెరుగు అందించారు. ఆలయ ఈఓ, అసిస్టెంట్ కమిషనర్ వి.హరిసూర్యప్రకాష్ భక్తులకు మజ్జిగ అందించి, చలివేందాన్ని ప్రారంభించారు. అమ్మవారి దర్శనాలు, ప్రసాదం, పూజా టిక్కెట్లు, ఫొటోల అమ్మకం ద్వారా రూ.1,10,714 ఆదాయం వచ్చినట్టు ఈఓ తెలిపారు. కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాడిపర్రులో ..

ఉండ్రాజవరం: వేసవి దాహార్తి తీర్చడానికి దాత గారపాటి సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో మండలంలోని తాడిపర్రు గ్రామంలో ఆదివారం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. స్థానికులతో పాటు రహదారి మీదుగా వెళ్లే ప్రయాణికులకు మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కె.విజయ చౌదరి, వాకలపూడి శ్రీనివాసు, సుంకవల్లి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

వనితకు మద్దతుగా గ్రామాల్లో ప్రచారం



దేవరపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ కేవీకే దుర్గారావు, వైఎస్సార్ సీపీ శ్రేణులు

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితకు మద్దతుగా ఆ పార్టీ శ్రేణులు ఆదివారం మండలంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తానేటి వనిత, రాజమహేంద్రవరం ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. శుక్రవారం నాటి వైఎస్సార్ సీపీ అభ్యర్థి తానేటి వనిత నామినేషన్ కార్యక్రమం విజయవంతం కావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. మేము సిద్ధం అంటూ ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ప్రచారం చేస్తున్నాయి. దేవరపల్లిలో ఎంపీపీ కేవీకే దుర్గారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజీనామా చేసిన గ్రావ వలంటీర్లు ప్రచారంలో పాల్గొని ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరుతున్నారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు కామిశెట్టి దుర్గారావు, మండల సేవాదళ్ చైర్మన్ మాధవరపు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కడిమి రాజు, సొసైటీ అధ్యక్షులు కవల శ్రీనివాస్, పచ్చా రాంగోపాల్ తదితరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. త్యాజంపూడిలో మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ కుసులూరి వెంకట సతీష్, రైతు విభాగం మండల కన్వీనర్ పల్లి వెంకట రత్నారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి. కృష్ణంపాలెంలో ఎంపీటీసీ సభ్యుడు సత్తి జగదీశ్వరరెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్తి సాయిఈశ్వరరెడ్డి, మండల మహిళా విభాగం కన్వీనర్ కడలి హైమావతి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బందపురంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సుంకర గంగరాజు, సుంకర రాంబాబు, పెనుపోతుల సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.

సామాజిక న్యాయానికి జగన్ పెద్దపీట

రాజమహేంద్రవరం సిటీ: సామాజిక న్యాయం గురించి మాటలు చెప్పడమే కాకుండా చేతల్లో చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఓఎన్‌జీసీ మాజీ ఈడీ డీఎంఆర్ శేఖర్ అన్నారు. ఆయన శనివారం జనసేన పార్టీకి రాజీనామా చేసి, పాయకరావుపేటలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆదివారం స్థానిక పేపర్ మిల్లు గేట్ ఎదురుగా గల శ్రీకృష్ణసాయి కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ నేత టీకే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు సత్కారం నిర్వహించారు. డీఎంఆర్ శేఖర్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో జనసేనలో చేరినప్పటికీ నిరాశే మిగిలిందన్నారు. బలహీన వర్గాల పిల్లలు బాగా చదువుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిన సీఎం జగన్ వైఖరి తనకు నచ్చిందన్నారు.

శ్రీనివాస్‌నాయుడికి మద్దతుగా ప్రచారం



నిడదవోలు ఒకటో వార్డులో మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ ప్రచారం



ఉండ్రాజవరంలో బూరుగుపల్లి సుబ్బారావు తదితరుల ప్రచారం

నిడదవోలు: అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ కోరారు. పట్టణంలోని 1వ వార్డులో ఆదివారం ఆయన వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు కోట్లాది రూపాయల నిధులతో పట్టణ రూపురేఖలు మార్చారన్నారు. ప్రధానంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెడుతూ నాలుగు లేన్ల రోడ్లు, పట్టణంలో దీర్ఘకాలిక సమస్యలైన మాలకోడు డ్రైన్ ప్రక్షాళన, భీమదొర డ్రైన్ ఆధునీకరణ, డంపింగ్ యార్డు ప్రక్షాళన పనులు చేపట్టామన్నారు. పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడిని రెండోసారి గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు ముంగండి కృపానందం, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో బూరుగుపల్లి సుబ్బారావు

ఉండ్రాజవరం: వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల తరఫున జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు ఆదివారం సాయంత్రం ఉండ్రాజవరంలోని గోస్తనీనది తోట, మెరక వీధుల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో నిడదవోలు ఎమ్మెల్యేగా జి.శ్రీనివాస్‌నాయుడిని, రాజమహేంద్రవరం ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. అలాగే పాలంగిలో సర్పంచ్ బొక్క శ్రీనివాస్, పాలాటి శరత్ బాబు, దొడ్డా సూర్యనారాయణ, బస్వా ఏసు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ మెండే వెంకట్రావు, జుత్తిగ శ్రీనివాసు, బూరుగుపల్లి భాస్కరరావు, ఊబా మంగ, తానేటి రాజేంద్రప్రసాద్, రేవాడి యల్లారావు, గంటా వెంకన్న, సాధనాల శ్రీనివాస్, బీఎస్సార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.